క్లుప్తంగా


ఇంటింటి కుళాయిల ప్రారంభం



కుళాయిలను ప్రారంభిస్తున్న సన్యాసి నాయుడు, తదితరులు

గుర్ల: నక్కలపేటలో జలజీవన్ మిషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి కుళాయిలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ సర్పంచ్ వల్లూరి రాము, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

మారిక రోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాములమ్మ, తదితరులు

వేపాడ: మండలంలోని గిరిశిఖ మారిక గ్రామ రోడ్డు నిర్మాణ పనులను తహసీల్దార్ జె.రాములమ్మ పరిశీంచారు. కొండపై జేసీబీతో చేపడుతున్న మట్టి పనులను, అటవీశాఖ అధికారులు రోడ్డు కోసం హద్దులు నిర్ధారిస్తూ వేసిన రాళ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సుమారు 8 కిలో మీటర్ల దూరంలో కొండపై ఉన్న మారిక గ్రామానికి నడిచి వెళ్లి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది, ఏపీ రైతుసంఘం జిల్లా నాయకుడు చల్లా జగన్, తదితరులున్నారు.

రక్షిత తాగునీరు సరఫరా చేయండి

బొండపల్లి: గ్రామాల్లో ప్రజలకు రక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఏ.వి. సాల్మన్‌రాజు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో బుధవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తరచూ పారిశుద్ధ్య పనులు చేయించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంపీడీఓ జి.గిరిబాల, ఏపీఓ బి.కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

క్వారీ నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ

వేపాడ: వీలుపర్తి సమీపంలో క్వారీ నిర్వహణకు అనుమతులు మంజూరు చేసేందుకు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సరిత, డీఆర్ఓ శ్రీనివాసమూర్తి ఆ ధ్వర్యంలో బుధవారం ప్రజాభిప్రాయసేకరణ చేశారు. సర్వే నంబర్-6లో 11 హెక్టార్లలో రోడ్ మెటల్ తవ్వకాలకు మెసెర్స్ శ్రీగణేష్ గ్రానైట్, మినరల్స్ సంస్థకు ఏడాది కాలానికి అనుమతులు ఇచ్చే విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని గ్రామస్తులు తెలిపారు. స్థానికులకు ఉపాధి కల్పించాలని, లారీలు అధిక లోడ్ తీసుకెళ్లడం నియంత్రించా లని, లారీలు వెళ్లేటప్పుడు దుమ్ము, ధూళి ఎగరకుండా, భారీ పేలుళ్లను, క్వారీ సమీపంలో ని పొలాల్లో రాళ్లు పడకుండా నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్వారీ యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ ప్ర జలకు ఇబ్బంది కలగకుండా క్వారీ నిర్వహిస్తామని,గ్రామస్తులు సూచనలను పరిగణన లోకి తీసుకుంటామని చెప్పారు. ఉపతహసీ ల్దార్ సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లలో కోత..!

- గంట్యాడ మండలంలో 2024 జూన్ నాటికి పింఛన్‌దారుల సంఖ్య : 11,208
- జనవరి 2025 నాటికి పింఛన్ దారుల సంఖ్య: 10,917
- పెదవేమలి గ్రామంలోనే 24 మంది దివ్యాంగులకు నిలిచిన పింఛన్

గంట్యాడ: కూటమిని గెలిపిస్తే పింఛన్ మొత్తాన్ని పెంచుతామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబునాయుడుతో పాటు కూటమి నాయకులంతా ఊరూరా ఊదరగొట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్లు మంజూరు చేయడం మాట పక్కనపెడితే.. 60 ఏళ్లు నిండి న వారికి కూడా కొత్తగా పింఛన్ మంజూరు చేయలేదు. పైగా ఎప్పటి నుంచో పింఛన్ అందుకుంటున్న వారికి పింఛన్ నిలిపివేస్తు న్నారు. ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలనే ఆలోచనలో కూటమి ప్రభుత్వం పింఛన్‌దారుల సంఖ్యను తగ్గిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏళ్ల తరబడి పింఛన్లు అందుకుంటున్న వారిలో కొందరు ఇప్పుడు అనర్హులుగా ప్రభుత్వానికి కనిపిస్తు న్నారు. కూటమి నేతల ఒత్తిడితో అధికారులు ఇష్టారాజ్యంగా పింఛన్ లబ్ధిదారుల్లో కోత విధిస్తున్నారని సర్వత్రా చర్చించుకుంటున్నారు.



ఈ ఫొటోలో కనిపిస్తున్న దివ్యాంగుడి పేరు పొటుపు రెడ్డి భార్గవ్. ఇతనది పెదవేమలి గ్రామం. పుట్టుకతోనే పోలియో బారిన పడ్డాడు. ఇదివరకు ఇతనికి పింఛన్ అందేది. మూడు నెలల క్రితమే అధికారులు ఇతనికి పింఛన్ నిలిపివేశారు. కూటమి నేతల ఒత్తిడి వల్లే పింఛన్ తొలగించినట్టు సమాచారం. ఒక్క పెదవేమలి గ్రామంలోనే భార్గవ్‌తో పాటు మరో 23 మంది దివ్యాంగులకు పింఛన్లు నిలిపివేశారు.



దరఖాస్తు చేసుకునే అవకాశం లేదు

6 నెలల్లో 291 మందికి పింఛన్ల కోత

కూటమి అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే మండలంలో వందల సంఖ్యలో పింఛన్లు తగ్గిపోయాయి. మండలంలో 2024 జూన్ నాటికి 11,208 లబ్ధిదారులు ఉండేవారు. 2025 జనవరి నాటికి వారి సంఖ్య 10,917కి తగ్గింది. 6 నెలల్లో 291 మందికి పింఛన్లు నిలిచిపోయాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులు సచివాలయాల్లో దరఖా స్తు చేసుకుంటే వాటిని పరిశీలించి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా పింఛన్ మంజూరు చేసేవారు. 2019 నుంచి 2023 జూన్ నాటికి ఏడాదికి సగటున 11,819 మంది పింఛన్ అందుకున్నారు. అయిదేళ్లలో పింఛన్ల కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.45.67 కోట్లు ఖర్చు చేసింది.

కూటమి సర్కార్ వచ్చిన తర్వాత కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఎంతోమంది దివ్యాంగులు, 60 ఏళ్లు నిండిన వృద్ధులు, వితంతువులు, మత్స్యకారులు, గీత కార్మికులు దరఖాస్తు చేసుకునేందుకు లాగిన్ ఎప్పుడు ఓపెన్ అవుతుందా అని కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల కోడ్‌కు ముందు మండలంలో 130 మంది వరకు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి కూడా ఇప్పటి వరకు పింఛన్ మంజూరు కాలేదు. కొత్త పింఛన్లు మంజూరుకు ఆసక్తి చూపని ప్రభుత్వం..ఉన్న పింఛన్లు తొలగించే పనిలో బిజీగా ఉందని అంతా చర్చించుకుంటున్నారు.

క్షయపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న స్టేట్ టీబీ అధికారి జశ్వంత్

బొండపల్లి: క్షయ(టీబీ)వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర టీబీ, హెచ్‌ఐవీ నిర్మూలన అధికారి డాక్టర్ జశ్వంత్ సూచించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూ లన కార్యక్రమంలో భాగంగా ఒంపల్లి గ్రామంలో బొండపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ జశ్వంత్ మాట్లాడుతూ రోజుల తరబడి దగ్గుతో పాటు, జ్వరం ఉన్న వ్యక్తులు, ఆకలి మందగించడం, ఆయాసం, కఫంలో రక్తపు జీరలు పడడం వంటి లక్షణాలున్న వారు వెంటనే క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే వైద్యులు సూచించిన విధంగా క్రమం తప్పకుండా మందులు వాడితే నయమవుతుందన్నారు. టీబీ సూపర్‌వైజర్ రాము, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.ఎ. భాషా, హెచ్‌వీ రాధాకుమారి, ఎంఎల్‌హెచ్‌పీ హారిక, ఎఎన్ఎం రమణమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించండి



ఆందోళన చేస్తున్న 202 కాలనీ వాసులు

కొత్తవలస: తమకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని 202 కాలనీ వాసులు బుధవారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నా యని, అంతా కూలి పనే ఆధారంగా కుటుంబాలను పోషించు కుంటున్నట్లు చెప్పారు. గత కొద్ది నెలలుగా తమకు అధికారులు ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని వాపోయారు. బయట కూడా పెద్దగా కూలీ పనులు దొరకడం లేదని కుటుంబ పోషణ భారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో అర్హులందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి, ఉపాధి పనులు కల్పిం చాలని కోరారు. సమస్యను ఉపాధి హామీ ఏపీఓ జనార్దనరావు వద్ద సాక్షి ప్రస్తావించగా... విచారణ చేసి అర్హులకు తక్షణమే జాబ్‌కార్డులు అందజేసి, ఉపాధి పనులు కల్పిస్తామని తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

దత్తిరాజేరు: కిశోర బాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, రక్తహీనత సమస్య తలెత్తదని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ అన్నా రు. కిశోరి వికాసం కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీకార్యకర్తలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు శ్యామలత, అపర్ణరాణి, ఇందిరా భవాని, పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 34 మంది ఎంపిక

శృంగవరపుకోట: హెటిరో కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు స్థానిక వివేకానంద విద్యాసంస్థలో కంపెనీ ప్రతినిధులు బుధవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. పీజీ, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు 85మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా వీరిలో 34 మంది ఎంపికయ్యారు. విద్యార్థులను వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ సీహెచ్.ఆర్.కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు అభినందించారు.

ఆరుగురి అరెస్టు

శృంగవరపుకోట: ధర్మవరం గ్రామం వద్ద ఉన్న యాతపేటలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు బుధవాం అదుపులోకి తీసుకున్నారు.వారినుంచి రూ.1,370 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అలాగే పట్టణంలోని పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గంజాయి పీల్చుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని ఎస్.కోట ఎస్‌ఐ గంగరాజు తెలిపారు. అయితే ఈ కేసుల్లో నిందితుల వివరాలను మాత్రం పోలీసులు వెల్లడించలేదు.

600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

కొత్తవలస: రామలింగాపురం శివారులో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లం ఊటను కొత్తవలస ఎక్సైజ్ ఎస్‌ఐ వి.ఎస్.రాజు, ఎక్సైజ్ పోలీస్‌లు బుధవారం ధ్వంసం చేశారు. అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు దాడులు చేశామని ఎస్‌ఐ చెప్పారు. బెల్లం ఊటను నిల్వచేసిన డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



బొండపల్లి: శిక్షణకు హాజరైన వివిధ శాఖల ఉద్యోగులు

బొండపల్లి/గజపతినగరం: బాల్యవివాహాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేద్దామని గంట్యాడ, గజపతినగరం ఐసీడీఎస్ పీఓలు బి.ఉమాభారతి, నాగమణి అన్నారు. కిశోరి వికాసం కార్యక్రమంపై బొండపల్లి, గజపతినగరం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఆయా మండల కేంద్రాల్లో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా పీఓలు మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమ న్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే పోలీసులకు కాని, చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 1098కు కాని సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలు, బాలికల హక్కులపై, రక్తహీనత సమస్య రాకుండా ఉండేం దుకు కిశోర బాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకునేలా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ప్రతిజ్ఞ చేయించారు. బొండపల్లి ఎంపీడీఓ జి.గిరిబాల, ఎంఈఓ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: మండలంలోని గొల్లలవలస పంచాయతీ మధుర గ్రామం రాచపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రౌతు అప్పలనాయుడు ఇటీవల అనా రోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం గొల్లలవలస వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణు గోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, స్థానిక సర్పంచ్ గోవింద్, సిరిదేవిపురం సర్పంచ్ అప్పలనాయుడు, ఎంపీటీసీ ఎస్.సీతారామరాజు, నాయకులు ఎస్.కృష్ణమూర్తిరాజు, రాళ్లపూడి గణపతిరావు, గుర్ల మండల నాయకుడు కె.వి.సూర్యనారాయణరాజు, గరివిడి మండల నాయకుడు వలిరెడ్డి లక్ష్మణరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఎందుకంత ప్రేమంట..?

- ఎస్.కోట మేజర్ పంచాయతీలో వర్గపోరు
- కోరంలేకపోయినా సమావేశం పూర్తయనట్టు ప్రకటించిన ఈఓ
- ఈఓ యత్నాన్ని అడ్డుకున్న సభ్యులు

శృంగవరపుకోట: మేజర్ పంచాయతీ ఎస్.కోటలో రచ్చ రాజుకుంటోంది. ప్రజల బాగోగుల్ని పట్టించుకుని, సమస్యల్ని పరిష్కరించాల్సిన పంచాయతీ పాలకులు మూడు వర్గాలుగా చీలిపోయారు. అందుకు సాక్ష్యం బుధవారం నిర్వహించిన పంచాయతీ సమావేశమే. ఉదయం 11 గంటలకు పంచాయతీ సమావేశం ఉందని సభ్యులకు సమాచారం ఇచ్చారు. పంచాయతీ ఈఓ అనూరాధ నేతృత్వంలో సర్పంచ్ సంతోషికుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి 20మంది వార్డుసభ్యులు హాజరు కావాల్సి ఉండగా కేవలం ఐదుగురు వార్డు సభ్యులు హాజరయ్యారు. అయితే ఆరుగురు సభ్యులు, సర్పంచ్ ఉన్నారంటూ సమావేశం అయ్యిందని పంచాయతీ ఈఓ అనూరాధ ప్రకటించేశారు.



పంచాయతీ సమావేశం వాయిదా వేశామని ప్రకటిస్తున్న ఈఓపీఆర్డీ లక్ష్మి. పక్కన ఈఓ అనూరాధ

కోరం లేకుండానే...!

పంచాయతీ సమావేశం అయిపోయినట్లు ఈఓ ప్రకటించిన విషయం తెలుసుకున్న సమావేశానికి హాజరుకాని వార్డు సభ్యులు వెంటనే పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. ఐదుగురు సభ్యులే హాజరైన సమావేశాన్ని ఎలా ఆమోదిస్తారంటూ ఈఓను ప్రశ్నించారు. సంతకాలు చేసిన రిజిస్టర్ చూపాలని పట్టుబట్టారు. స్థానికంగా అందుబాటులో లేని, క్యాంప్ వెళ్లిన సభ్యుల సంతకాలతో సమావేశాలు పూర్తయినట్టు చేయడంలో ఆంతర్యం ఏమిటని, సర్పంచ్ వర్గంపై ఎందుకంత ప్రేమ, నిబంధనలు పట్టించుకోరా అని వైస్ సర్పంచ్ మోపాడ కుమార్, సభ్యులు పెదగాడి రాజు, కాపుగంటి వాసు నిలదీశారు.ఫోన్‌లో డీపీఓకు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కరిం చాలని ఈఓపీఆర్డీ లక్ష్మిని డీపీఓ ఆదేశించడంతో ఆమె పంచాయతీ కార్యాలయానికి వచ్చి సభ్యుల సంతకాలు, హాజరు పరిశీలించారు. కోరం లేక సమావేశం వాయిదా వేశామని ప్రకటించారు.

మళ్లీ అదే తీరు..

పంచాయతీ ఈఓ అనూరాధ గత నెల 28న కూడా ఇలాగే కోరం లేకపోయినా సమావేశం పూర్తయినట్లు ప్రకటించేశారు. సమావేశానికి హాజరు కాని మిగిలిన సభ్యుల తిరుగుబాటుతో తప్పు జరిగిందని, సమావేశం వాయిదా వేశామని ప్రకటించారు. బుధవారం కూడా మళ్లీ అదే తీరున వ్యవహరించారు. ఈఓ తీరుపై అంతా నివ్వెరపోతు న్నారు. పంచాయతీరాజ్ చట్టాలను, నిబంధనలను ఈఓ పట్టించుకోవడం లేదని వార్డు సభ్యులు వాపోతున్నారు. పంచాయతీ కార్యాలయ సిబ్బంది పంచాయతీ తమ సొంత జాగీరు అన్న తీరుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ఆధ్యాత్మిక నిలయం.. శ్రీమద్రామాయణ ప్రాంగణం

విజయనగరం: 'రాముడే నా శ్వాస - శ్రీరామాయణమే నా భాష' అన్న సూక్తితో విజయనగరం మండల పరిధిలోని శ్రీమద్రామాయణ ప్రాంగణం ఆధ్యాత్మిక నిలయంగా వెల్లువిరుస్తోంది. రామాయణంలోని విలువలను భావి భారత పౌరుల జీవన విధానంలో భాగం చేయడం, ఇతిహాసాలలోని అద్భుత జ్ఞానాన్ని విద్యావ్యవస్థలో భాగం చేయచ్చు అని ఎలుగెత్తి చాటడంలో ఈ క్షేత్రం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. ఇదే ప్రాంగణంలో ప్రపంచంలోనే వాల్మీకి రామాయణంపై మొట్టమొదటి పరిశోధన కేంద్రమైన వాల్మీకి రీసెర్చ్ సెంటర్ ఆన్ రామాయణ'ను ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు జాతికి అంకితం చశారు. వాల్మీకి రామాయణంపై పరిశోధనను చిన్నతనం నుంచి ప్రోత్సహించి దానిలోని విలువలను భావితరాలకు రుచి చూపించడంతో పాటు ఆరోగ్యమైన, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నదే పరిశోధన కేంద్రం ముఖ్య లక్ష్యం. ఈ పరిశోధనా కేంద్రం వాల్మీకి రామాయణంపై ఎందరో మహానుభావుల మార్గదర్శకంతో, ''శ్రీ రామాయణ శంఖారావం'' అన్న ఒక మహా సదస్సుతో తన ఆవిర్భావాన్ని చాటుకుంది. 'ఇంటర్నేషనల్ యూత్ కన్క్లేవ్ ఆన్ రామాయణ' పేరిట జనవరి 24 నుంచి 26 వరకు రామనారాయణ ప్రాంగణం 'వాల్మీకి రీసెర్చ్ సెంటర్ కేంద్రంగా' లో ఈ మహాసదస్సు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు నారాయణం శ్రీనివాస్ తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ నుంచి అయినా ఎవరైనా దీనిలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు. ఈ మహా సదస్సులో పాల్గొనదలచిన వారు రామాయణంలోని ఏదో ఒక అంశం ఎంచుకొని దాని మీద ఒక వ్యాసాన్ని రాసి పంపించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సెల్: 93470 66622/82969 44982 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈనెల 20వ తేదీలోగా వ్యాసాలను 'వారధి2025ఎట్‌దిరేట్‌ఆఫ్‌జిమెయిల్‌డాట్‌కామ్' మెయిల్‌కు పంపించాలని వివరించారు.



శ్రీమద్రామాయణ ప్రాంగణం



నారాయణం శ్రీనివాస్

బొమ్మనలో గేమ్ ఛేంజర్ ఆఫర్స్



బొమ్మన వరలక్ష్మి సిల్క్స్ గోరు వీరభద్రుడు

విజయనగరం: సంక్రాంతి పండగను పురస్కరించుకుని బొమ్మన వరలక్ష్మి సిల్క్స్ 'గేమ్ ఛేంజర్ ' ఆఫర్స్‌ను అందుబాటులో ఉంచింది. ఆధునాతన మోడల్స్‌లో చిన్నా, పెద్దా, స్త్రీ, పురుషులందరికీ అవసరమైన నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతోంది. ఈ ఏడాది పట్టు, ఫ్యాన్సీ చీరలు, బ్రాండెడ్ జీన్స్, లేడీస్ డ్రెస్సులు, టాప్‌లు, టీషర్టులు, బెడ్ షీట్‌లు, రగ్గులు, వర్క్ శారీస్‌పై బంపర్ ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ ప్రొప్రైటర్ గోరు వీరభద్రుడు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గత మూడేళ్లలో కొనుగోలు, అమ్మకాలు భేష్



సాయిమిత్ర, సీఎండీ, సాయి గోల్డెన్ వెంచర్

విజయనగరం ఫోర్ట్: గత ప్రభుత్వం విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించిన తరువాత విజయనగరం చుట్టుపక్కల భూములు బంగారంలా మారాయి. ఈ తరుణంలో విజయనగరం చుట్టుపక్కల ఉన్న భూములను గత మూడు నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరు తదితర ప్రాంతాల వారు వచ్చి పెట్టుబడులు పెట్టి కొనుగోలు, అమ్మకాలు బాగా చేశారు. ఇదే తరుణంలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌ఫోర్ట్ విజయనగరానికి అతి సమీపంలో ఉన్న కారణంగా విజయనగరం నుంచి వైజాగ్, విజయనగరం నుంచి శ్రీకాకుళం మధ్య దూరాలను గమనిస్తే విజయనగరం, నాతవలస నుంచి రింగ్ రోడ్డు కేవలం 15 నిమిషాలు ప్రయాణం కావడంతో విజయనగరం కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి భూములు నివాస యోగ స్థలాలుగా మారాయి. అవన్నీ గత నాలుగేళ్లల్లో అపార్టుమెంట్‌లుగా మారాయి. కొంతకాలంగా కొత్తగా ఎక్కడా కూడా కార్పొరేషన్ పరిధిలో వెంచర్లు లేకపోవడం వల్ల విజయనగరం పరిధి ఈ రోజు అమాంతం అయిదు కిలోమీటర్ల నుంచి పది కిలోమీటర్ల వరకు పెరిగింది.

అద్భుతమైన వెంచర్లు

విజయనగరం లోకల్‌లో 12 సంవత్సరాలు రియల్ ఎస్టేట్ అనుభవంలో ఎన్నో అద్భుతమైనటువంటి వెంచర్లను డెవలప్ చేయడంతో పాటు మన విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కేవలం రూ.38లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇండివిడ్యువల్ హౌస్ 90 శాతం బ్యాంకు లోన్ సదుపాయంతో ప్రతీ సామాన్యులకు సైతం అందుబాటు ధరలో అందించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి.

– సాయిమిత్ర, సీఎండీ, సాయి గోల్డెన్ వెంచర్

విజయనగరంలోనూ ఐవీఎఫ్ సేవలు



జీఎన్‌టెక్ సంస్థతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్న లండన్ ఐవీఎఫ్ ప్రతినిధులు

సాక్షిప్రతినిధి, విజయనగరం: లండన్ ఐవీఎఫ్ కేంద్రం సేవలు విజయనగరంలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం కోట జంక్షన్‌లో తమ కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ లండన్ ఐవీఎఫ్ 2015లో విశాఖపట్నంలో తొలి బ్రాంచ్ ప్రారంభించినట్లు చెప్పారు. సంతానోత్పత్తి చికిత్సలో విశేష సేవలందిస్తోందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత జెనోమిక్ ఫెర్టిలిటీ అనాలసిస్ టెక్నాలజీని లండన్ ఐవీఎఫ్ అందిపుచ్చుకుందన్నారు. జీనీఫెమినా, జీనీ యాండ్రో అనే అధునాతన సాంకేతిక ప్రక్రియల ద్వారా పురుషులతో పాటు మహిళల్లోనూ వంధ్యత్వ నివారణకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జీన్ టెక్.జీఎస్‌ఏ టెక్నాలజీల సాయంతో జీనీఫెమినా, జీని యాండ్రో చికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. యూకేలో శిక్షణ పొందిన వైద్య నిపుణులను ఈ చికిత్సల కోసం నియమించినట్లు, పునరుత్పత్తి వైఫల్యాలను కనుగొనేందుకు చేసిన కృషికి టైమ్స్ గ్రూప్ ద్వారా ఏపీ బెస్ట్ అవార్డును అందుకున్నామని చెప్పారు. జీన్టెక్ వ్యవస్థాపకులు, చీఫ్ సైన్స్ అధికారి డాక్టర్ అనూరాధా ఉడుముడి పునరుత్పత్తి చికిత్సా విధానాలలో సాంకేతికతను జోడించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు.

గుండె పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- కాస్వి ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ బొబ్బిలి రవికిషోర్



విజయనగరం ఫోర్ట్: మానవుని ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు, ఉరుకులు పరుగులతో జీవనం, శారీరక శ్రమ లేక పోవడం వల్ల ప్రజలు గుండె జబ్బులు బారిన ఎక్కువగా పడుతున్నారు. ఉద్యోగులు పని ఒత్తిడి, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు జీవనం ఏ విధంగా సాగించాలనే అనే ఆందోళన, విద్యార్థులకు భవిష్యత్‌పై ఇలా ప్రతీ ఒక్కరిలోను ఏదో ఒక ఆందోళనకు గురవుతున్నారు. దీని వల్ల అత్యంత ప్రధానమైన గుండెకు హాని జరిగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో గుండెను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాస్వి ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ బొబ్బిలి రవికిషోర్ మంగళవారం సాక్షితో మాట్లాడారు. ఇటీవల ఆస్పత్రికి గుండె జబ్బులతో ఎక్కువగా రోగులు వస్తున్నారు. గతంలో 60, 70 ఏళ్ల వారు గుండె జబ్బులు బారిన పడేవారు. ప్రస్తుతం 25, 30 ఏళ్లకే గుండెపోటు బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కంటే పట్టణ ప్రాంత ప్రజలే ఎక్కువగా గుండె జబ్బులు బారిన పడుతున్నారు. సరైన ఆహార నియమాలు పాటించకపోవడం, కొవ్వు అధికంగా ఉంటే ఆహార పదార్థాలను అధికంగా తినడం తదితర కారణాల వల్ల ఎక్కువ మంది గుండెజబ్బులు బారిన పడుతున్నారు. జంక్ ఫుడ్స్ తినడం వల్ల, టీవీ అధికంగా చూడడం వల్ల శారీరక వ్యాయామం లేకపోవడం, ఒకే చోట 8 నుంచి 12 గంటల పాటు పని చేయడం, మానసిక ఒత్తిడి, సంఘర్షణ, ఆత్మన్యూనత, పొగతాగడం, ఆల్కహాల్ సేవించడం వంటి వాటి వల్ల గుండె పోటుకు గురవుతున్నారు.

ఇలా సేఫ్..

ప్రతీ రోజు అరగంట పాటు వ్యాయామం చేయడం, మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా గడపడం, పొగ తాగడం, మద్యం సేవించడం పూర్తిగా మానివేయడం వల్ల గుండె జబ్బులు బారిన పడకుండా ఉండవచ్చు. 30 సంవత్సరాలు పైబడిన వారు ప్రతీ 6 నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. కాస్వి ఆస్పత్రిలో గుండె సంబంధిత వ్యాధులు అన్నింటికి చికిత్స అందించడం జరుగుతుంది. ఆస్పత్రిలో గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స అందించడానికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

ఎముకల వ్యాధిగ్రస్తులకు ఆధునాతన వైద్య సేవలు



డాక్టర్ ప్రవీణ్‌కుమార్

ఎముకల వ్యాధిగ్రస్తులకు కాస్వి ఆస్పత్రిలో ఆధునాతన వైద్య సేవలు అందిస్తున్నామని ఆస్పత్రి ఎండీ డాక్టర్ మోపాడ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, ఆప్తామాలజీ, పలమనాలజీ, సైకియాట్రీ, అంకాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరో సర్జరీ, ఈఎన్‌టీ, న్యూరాలజీ, యూరాలజీ, పిడియాట్రిక్ తదితర విభాగాల్లో 24 గంటలూ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎంఆర్ఐ స్కాన్, సిటిస్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్సరే వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలు చేస్తామన్నారు.



2024 సంవత్సరానికి సంబంధించి 'ఇండియా బెస్ట్ ఎంఎస్ఎంఈ 5000' అవార్డు చేజిక్కించుకున్న ప్రకాశరావు

అంచెలంచెలుగా ఎదుగుతూ పలువురికి ఉపాధి కల్పిస్తూ..

విజయనగరం: తాను ఎదగడంతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలన్న సత్సంకల్పంతో స్థాపించిన డీకేఎస్ ఉడెన్ ప్యాలెట్స్, ఫర్నీచర్, ప్యాకింగ్ మెటీరియల్స్ సంస్థ అంచెలంచెలుగా ఎదుగుతోంది. విజయనగరం జిల్లాలోని గరివిడి మండలం శేరిపేట గ్రామంలో ఐదేళ్ల కిందట స్థాపించిన సంస్థ ఉడెన్ ప్యాలెట్స్ విభాగంలో అగ్రగామిగా నిలుస్తూ, నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులు తయారుచేస్తూ 'ఇండియా బెస్ట్ ఎంఎస్ఎంఈ 5000' అవార్డు దక్కించుకుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటీరియర్ ఉడెన్ ఉత్పత్తులు వినియోగదారులకు అందిస్తున్నారు. ఈ ప్రక్రియలో శేరిపేట గ్రామ యువకులు కూడా వృత్తిలో రాణించేలా భాగస్వాములను చేస్తున్నారు. అన్ని రకాల హోమ్, కమర్షియల్ ఫర్నీచర్ వినియోగదారులకు అందిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు డబ్బాడ ప్రకాశరావు తెలిపారు.

నిరుపేదల ఆశాజ్యోతి'సాయి సిద్ధార్థ'

- నామమాత్రపు రుసుములకే ఉన్నత చదువులు



ఎస్.చంద్రశేఖర్, కరస్పాండెంట్



డాక్టర్ ఎస్. పెద్దినాయుడు, కళాశాల చైర్మన్

విజయనగరం: గజపతినగరం మండలం బోడసింగిపేట గ్రామ పరిధిలో 5.21 ఎకరిత విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సాయిసిద్ధార్థ విద్యా సంస్థలు నిరుపేదలకు ఆశాజ్యోతిగా మారాయి. 1999లో శీరంరెడ్డి సన్యాసినాయుడు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో తొలుత సాయిసిద్ధార్థ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలను స్థాపించారు. ఎన్‌హెచ్-43కు ఆనుకుని సొంత భవనాలతో ఉన్న విద్యాలయంలో నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ప్రారంభ సంవత్సరంలో 122 మంది ఇంటర్, 72 మంది డిగ్రీ విద్యార్థులు ప్రారంభమైన కళాశాలలో ప్రస్తుతం 2,700 మంది విద్యార్థులున్నారు. ఈ ప్రయాణంలో 2003 సంవత్సరంలో కోళ్ల అప్పలనాయుడు బీఈడీ కళాశాలను స్థాపించి, ఎంతోమంది ఉపాధ్యాయులను సమాజానికి అందిస్తున్నారు. విద్యార్థులకు మెరుగైన వసతిగృహాలు కూడా అందుబాటులో ఉన్నాయి. డిగ్రీ విద్యార్థులకు స్పెషల్ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. తాతలు శీరంరెడ్డి సన్యాసినాయుడు, కోళ్ల అప్పలనాయుడు స్ఫూర్తితో తల్లిదండ్రులు డాక్టర్ పెద్దినాయుడు, శారద ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి సామాజిక కార్యక్రమాలు చేపడుతుంటామని కళాశాల చైర్మన్ పెద్దినాయుడు తెలిపారు. అలాగే దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.